సాక్షి తిరుపతి

శుక్రవారం । 4 । ఆగస్టు । 2023



వేడుకగా మహాయాగం

తిరుపతిలో శ్రీమహాలక్ష్మి మహాయాగ యజ్ఞం గురువారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. శోభాయాత్ర ఆకట్టుకుంది. - 8లో



కీళ్లపూడిలో ఉద్రిక్తత

పిచ్చాటూరు మండలం, కీళపూడిలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. నిందితులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. - 8లో

	గరిష్టం	కనిష్టం
తిరుపతి	33	24
చిత్తూరు	32	24
తిరుమల	28	20
గూడూరు	33	26
నగరి	33	24

న్యూస్‌రీల్

శ్రీవారి దర్శనానికి 12 గంటలు

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లో 9 కంపార్ట్‌మెంట్లు నిండాయి. బుధవారం అర్ధరాత్రి వరకు 69,365 మంది స్వామివారిని దర్శించుకోగా.. 26,006 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ.3.05 కోట్లు సమర్పించారు. టైం స్లాట్ టిక్కెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతుండగా.. దర్శన టిక్కెట్లు లేని భక్తులకు 12 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు కలిగిన భక్తులకు 2 గంటల్లో దర్శనం లభిస్తోంది.

అవగాహన సదస్సు

తిరుపతి అర్బన్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు నెలవారీ వాయిదా పద్ధతిలో వాహనాలను కొనుగోలు చేయడానికి కలెక్టరేట్‌లో శనివారం అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు నెడ్‌క్యాంప్ సంస్థ పాజెక్టు డైరెక్టర్ రామలింగయ్య తెలిపారు. జీరో డౌన్ పేమెంట్‌తో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు కొనుగోలు చేయడానికి వెసులుబాటు ఉందన్నారు.

పాడి రైతులకు సబ్సిడీ విత్తనాలు

తిరుపతి అర్బన్: పాడి రైతులకు ప్రభుత్వం సబ్సిడీ విత్తనాలతోపాటు పనిముట్లు పంపిణీ చేస్తోందని పశువైద్యశాఖ డెప్యూటీ డైరెక్టర్ ఉమామహేశ్వరి తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ సచివాలయాల పరిధిలోని వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాల్లో రూ.33,970 విలువ చేసే గడ్డి కత్తిరింపు యంత్రాలను 40 శాతం సబ్సిడీతో రూ.20,382కే అందిస్తున్నట్లు తెలిపారు. మరోవైపు 75శాతం సబ్సిడీతో జొన్నలు, మొక్క జొన్నలు పాడి రైతులకు పంపిణీ చేస్తున్నామన్నారు. సబ్సిడీ పోను కేజీ జొన్నలు రూ.17.88, కేజీ మొక్కజొన్న రూ.17కే అందజేస్తున్నట్లు వెల్లడించారు. లంపి స్కిన్ వ్యాధి సోకకుండా ముందస్తుగా జిల్లా వ్యాప్తంగా రెండు రోజులుగా టీకాలు వేస్తున్నట్లు వివరించారు. అయితే తెల్లజాతికి చెందిన పశువులకు మాత్రమే ఈ టీకాలు వేయాల్సి ఉందని వెల్లడించారు.

దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి అర్బన్: వైఎస్సార్ లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డులు–2023కి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా క్రీడల అధికారి డాక్టర్ మురళీకృష్ణారెడ్డి తెలిపారు. ప్రధానంగా కళలు, సామాజికసేవ, సైన్స్ అండ్ ఇంజినీరింగ్, ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ, మెడిసిన్, లిటరేచర్ అండ్ ఎడ్యుకేషన్, పబ్లిక్ అఫైర్స్, సివిల్ సర్వీసెస్, స్పోర్ట్స్ తదితర రంగాల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చూపిన వ్యక్తులు అర్హులని పేర్కొన్నారు. అలాగే స్వచ్ఛంద సంస్థలు, సొసైటీలు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. క్రీడా రంగంలో ఆసక్తి, అర్హత ఉన్న వ్యక్తులు, సంస్థలు ఆగస్టు 20వ తేదీ సాయంత్రం 5 గంటల్లోగా దరఖాస్తులు సమర్పించాలని వివరించారు incentives.schemes@gmail.com లేదా secypolitical@ap.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేయాలని ఆయన సూచించారు.

ఎన్‌సీసీ వార్షిక శిక్షణా శిబిరం

తిరుపతి సిటీ: 35వ ఎన్‌సీసీ ఆంధ్ర బెటాలియన్ ఆధ్వర్యంలో ఎన్‌సీసీ నగర్‌లో విద్యార్థులకు ఈనెల 9 నుంచి 23వ తేదీ వరకు వార్షిక శిక్షణా శిబిరం నిర్వహించనున్నారు. ఇందులో చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి జిల్లాలకు చెందిన ఎన్‌సీసీ క్యాడెట్లు హాజరుకానున్నారు. ఇందులో ప్రతిభ చూపిన ఎన్‌సీసీ విద్యార్థులకు ఢిల్లీలో ఆగస్టు 15న జరిగే రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొనే అవకాశం కల్పించనున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు.

సహాయం చేద్దాం



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న డీటీఓ సీతారామిరెడ్డి

తిరుపతి మంగళం: రోడ్డు ప్రమాద బాధితులకు సహాయం చేయడం అందరి బాధ్యతని జిల్లా రవాణాశాఖ అధికారి సీతారామిరెడ్డి తెలిపారు. ఆయన గురువారం పెళ్లకూరుకు చెందిన చాగణం లలితమ్మ భాస్కరరావు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రమాద బాధితులకు సహాయం చేయడంపై పలు సూచనలతో రూపొందించిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో అనేకమంది మరణిస్తున్నారని తెలిపారు. ప్రమాదం జరిగిన మొదటి 60 నిమిషాలు మరణాలను తగ్గించడానికి కీలకమన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే సమీపంలోని వారు బాధితులకు సహాయం చేయాలన్నారు. వారిని వైద్యులు, పోలీసులు కూడా ఇబ్బంది పెట్టరని స్పష్టం చేశారు. సహాయం చేసిన వ్యక్తులకు గౌరవ సూచకంగా రూ.5 వేలు పారితోషికం అందజేస్తారన్నారు. దీనిపై అవగాహన కల్పించేందుకు చాగణం లలితమ్మ భాస్కరరావు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కరపత్రాలను ముద్రించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. ట్రస్ట్ సీఈఓ పెనుబల్లి సీతారామనాయుడు పాల్గొన్నారు.

చంద్ర ద్రోహం

14 ఏళ్ల ముఖ్యమంత్రి, 40 ఏళ్ల రాజకీయ ఇండస్ట్రీ అని చెప్పుకునే నారా చంద్రబాబునాయుడు తన సొంత జిల్లా ఉమ్మడి చిత్తూరుకు తీరని అన్యాయం చేశారు. తనకు రాజకీయ భిక్షపెట్టిన కుప్పం నియోజకవర్గ ప్రజలనూ నిట్ట నిలువునా ముంచేశారు. కృష్ణా జలాలు కుప్పానికి తీసుకొస్తానంటూ ప్రగల్భాలు పలికి తన అనుచరులకు దోచిపెట్టి మధ్యలోనే పనులు ఆపేశారు. ఇప్పుడు అధికార లేమితో మరో మారు పేట్రేగిపోతున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులకూ అడుగడుగునా అడ్డు తగులుతూ రాక్షసానందం పొందుతున్నారు. ఇందులో భాగంగానే 'ప్రాజెక్టుల పరిశీలన..యుద్ధభేరి' అంటూ మేగపోతు గాంభీర్యాలు పలుకుతూ జిల్లా పర్యటనకు శ్రీకారం చుడుతున్నారు. 'బాబూ నీకో దండం.. నువ్వు రావొద్దు స్వామీ' అంటూ ఆయన హయాంలో ఎదురైన ఇబ్బందులను గుర్తుచేసుకుని ప్రజలు ఆవేదన చెందుతున్నారు.

- కుప్పం నియోజకవర్గానికి చంద్రబాబు తీరని అన్యాయం
- కుప్పం బ్రాంచ్ కెనాల్ పేరుతో విచ్చలవిడిగా దోపిడీ
- పాలారు, ఆవులపల్లి, నేతిగుట్లపల్లె, ముదివేడు ప్రాజెక్టులను అడ్డుకున్న వైనం
- రూ.7,400 కోట్ల కేంద్ర నిధులకు అడ్డుపుల్ల వేసిందీ మీరే!
- నేటి నుంచి ఉమ్మడి చిత్తూరు జిల్లాలో చంద్రబాబు పర్యటన

సాక్షి, తిరుపతి: చంద్రబాబు తన సొంత నియోజకవర్గం కుప్పం వాసులకు సాగు, తాగునీరు అందివ్వలేకపోయారు. సీఎం హోదాలో జిల్లాకు వచ్చిన ప్రతిసారీ కృష్ణా జలాలను కుప్పానికి తీసుకొస్తానంటూ స్థానికుల చెవిలో పూలుబెట్టి మోసగించారు. హంద్రీ–నీవా ప్రాజెక్టులో భాగమైన కుప్పం ఉపకాలువ పనులు తన ముఖ్య అనుచరుడు, భాగస్వామి సీఎం రమేష్ (నాడు టీడీపీ.. నేడు బీజేపీ) కాంట్రాక్టు సంస్థకు అప్పగించి కోట్ల రూపాయలు దోచిపెట్టారు. 31 నెలలు కాంట్రాక్టు గడువును పెంచడమే కాకుండా.. ఒప్పందానికి మించి అదనంగా రూ.144 కోట్లను మంజూరు చేసి జేబులు నింపే ప్రయత్నం చేశారు.



ఆగిన హంద్రీ-నీవా కాలువ నిర్మాణం

దోచిపెట్టి..గొంతు ఎండబెట్టి!

చిత్తూరు జిల్లా, పలమనేరు నియోజకవర్గం, పెద్ద పంజాణి మండలంలోని అప్పినపల్లె చెరువు నుంచి కుప్పంలోని పరమసముద్రం చెరువు వరకు 143.9 కిలోమీటర్ల కాలువ పనులు, మూడు ఎత్తిపోతల పథకాలు, మధ్యలో కాంక్రీటు నిర్మాణాల కోసం 2015లో రూ.413 కోట్లతో టెండర్లు నిర్వహించారు. 4 శాతం ఎక్సెస్‌తో రూ.430.27 కోట్లకు టెండర్ వేసిన హెచ్‌ఈఎస్–ఆర్‌కే–కోయా జాయింట్ వెంచర్ పనిచేపట్టాక అప్పటి టీడీపీ ఎంపీ సీఎం రమేష్‌కు చెందిన రిత్విక్ ప్రాజెక్ట్ కాంట్రాక్టు సంస్థకు పనుల్లో భాగస్వామ్యం కల్పిస్తూ చంద్రబాబు ఉత్తర్వులిప్పించారు. ఈ పనులను 2016 జనవరి 4 నుంచి 2016 అక్టోబర్ 3 నాటికి పూర్తి చేయాలని గడువు విధించారు. ఆ గడువు లోపు పనులు చేయకపోవడంపై చర్యలు తీసుకోవాల్సిన చంద్రబాబు ప్రభుత్వం సదరు కాంట్రాక్టు సంస్థకు అనుకూలంగా 2016 అక్టోబర్ 4 నుంచి 2019 ఏప్రిల్ 30వ తేదీ వరకు ఐదుసార్లు గడువు పెంచారు. ఈ క్రమంలో 2019లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి రూ.85.05 కోట్ల పనులు పెండింగ్‌లో ఉన్నాయి. పనులు పూర్తిచేయాలని నోటీసులు జారీ చేసినా సదరు కాంట్రాక్టు సంస్థ ఖాతరు చేయకపోవడంతో 60సీ కింద ఆ సంస్థను తప్పించాల్సి వచ్చింది.

కుప్పం కాలువపై జగన్ చొరవ

కుప్పం కేబీసీ పనులను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరుగులు పెట్టిస్తున్నారు. 1.10 టీఎంసీల నీటిని తరలించేందుకు రూ.430.27 కోట్లతో చేపట్టిన ఈ కాలువ పలమనేరు నియోజకవర్గం, పెద్దపంజాణి మండలం అప్పినపల్లె చెరువు వద్ద ప్రారంభమై.. కుప్పం నియోజకవర్గం పరమసముద్రం చెరువులో కలుస్తుంది. 6,300 ఎకరాలకు సాగు, 4.05 లక్షల మందికి తాగు నీరు అందించనుంది.



చిత్తూరుకు బాబు వెన్నుపోటు



ఉమ్మడి చిత్తూరు జిల్లా తాగునీటి అవసరాల కోసం కేంద్రం మంజూరు చేసిన నిధులు రాకుండా నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు పక్కదారిపట్టించారు. రూ.7,400 కోట్లతో కండలేరు జలాశయం నుంచి శ్రీకాళహస్తి, తిరుపతి, చిత్తూరు, మదనపల్లికి నీరందించే బృహత్తర పథకాన్ని రద్దు చేశారు. కండలేరు నుంచి 6.61 టీఎంసీల నీరు తరలింపునకు టెండర్ నిర్వహిస్తే దాన్ని కూడా రద్దు చేసి జిల్లాకు తీరని అన్యాయం చేశారు. ఇలా గత టీడీపీ హయాంలో తన సొంత జిల్లాను పట్టించుకోకుండా ఎడారిగా మార్చేశారు. ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తుండడంతో తన వైఫల్యాలు, నిర్లక్ష్యాన్ని కప్పి పుచ్చుకునేందుకు వస్తున్న చంద్రబాబుపై జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



ఈ పాపాలు గుర్తులేవా బాబు?

- టీడీపీ హయాంలో ఒప్పంద విలువ కంటే అదనంగా రిత్విక్ ప్రాజెక్ట్ కాంట్రాక్టు సంస్థకు రూ.287 కోట్లు కట్టబెట్టారు.
- అదనంగా మట్టి పనులు చేశామని రూ.160 కోట్లు చెల్లించేలా అధికారులు చేసిన ప్రతిపాదనను స్టేట్‌లెవల్ స్టాండింగ్ కమిటీ తిరస్కరించింది.
- కాంక్రీటు నిర్మాణాలకు మాత్రమే అదనంగా చెల్లిస్తామని ఎస్‌ఎల్‌ఎస్‌సీ నిర్ణయం తీసుకోగా రూ.122.75 కోట్లు మంజూరు చేస్తూ 2018 సెప్టెంబర్ 7న జీవో నం.626 జారీచేశారు. కుప్పం కాలువ గట్టమీద మట్టిపనులు చేశారని 2019 జనవరి 28న జీవో నం.68 జారీచేసి మరో రూ.21.95 కోట్లు అదనంగా మంజూరు చేశారు.
- మొత్తంగా టీడీపీ సర్కార్ రిత్విక్ ప్రాజెక్టు కాంట్రాక్ట్ సంస్థకు అదనంగా రూ.144.7 కోట్లు దోచిపెట్టింది. ఈ దోపిడీ కోసం ప్రత్యేకంగా జీవో నం.32 తీసుకొచ్చింది. దీంతో కుప్పం కాలువ పని విలువ రూ.574.96 కోట్లకు చేరింది.

గంతులేసి.. చేతులు తడిపి



ఎన్నికలు సమీపిస్తుండడంతో 2019 జనవరి 21 నుంచి ఏప్రిల్ 11 వరకు కృష్ణా జలాలను ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని పెద్ద తిప్పసముద్రం మండలం నుంచి ప్రారంభమయ్యే పుంగనూరు ఉపకాలువకు మళ్లించారు. కాలువను కేవలం తడిపించి నీటిని విడుదల చేశామని ప్రకటించుకున్నారు. పలమనేరు నియోజకవర్గంలోని అప్పినపల్లె నుంచి 43వ కిలోమీటరులోని వి.కోట మండలం, నార్నిపల్లె వరకు జలాలు సాగి ఆగిపోయాయి. అయితే కుప్పం నియోజకవర్గంలోకి చుక్కనీరు దిగలేదు.

గాలేరు–నగరిని గాల్లో కలిపేశావ్?



గాలేరు–నగరి ప్రాజెక్టుకు 1995 నుంచి 2004 వారకు చంద్రబాబు ఖర్చు చేసింది కేవలం రూ.17.52 కోట్లు. అవి కూడా ఆఫీస్ నిర్వహణ కోసం. వైఎస్.రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక గాలేరు–నగరి కోసం రూ.4283.08 కోట్లు వెచ్చించారు. దీన్నిబట్టే తెలుస్తోంది.. బాబుకు తన సొంత జిల్లాపై ఎంత ప్రేమ ఉందో..?

ప్రాజెక్టులకు బాబు అడ్డుపుల్ల



పుంగనూరు మండలం, నేతిగుట్లపల్లె వద్ద ఆగిపోయిన ప్రాజెక్టు

చిత్తూరు జిల్లాలోనే చాలా వెనుకబడిన ప్రాంతాలైన పుంగనూరు, పీలేరు, మదనపల్లి, కుప్పం, పలమనేరు, తంబళ్లపల్లి ప్రాంతాలకు నీరందించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భావించారు. ఇందులో భాగంగా ఆవులపల్లి, నేతిగుంటపల్లి, ముదివేడు రిజర్వాయర్లతో ఆయా నియోజకవర్గాల్లోని చెరువులకు నీరు నింపేలా ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అందులో భాగంగా సుమారు రూ.1,600 కోట్లతో పనులకు శ్రీకారం చుట్టారు. అనంతపురం వాసులకు ఇబ్బంది లేకుండా తన సొంత నియోజకవర్గంలోని గండికోట రిజర్వాయర్ ద్వారా నికర జలాలను చిత్తూరు జిల్లాలోని ఆయా ప్రాంతాలకు ఇచ్చేందుకు ఆలోచన చేశారు. అయితే ఇందులో రూ.2,600 కోట్లు అవినీతి జరిగిందని, పర్యావరణ అనుమతులు లేవంటూ బాబు తన అనుచరుల ద్వారా గ్రీన్ ట్రిబ్యునల్‌ని ఆశ్రయించి అడ్డుకున్నారు.

పాలారు..నిన్నొదిలేశారు!



పాలారు ప్రాజెక్టు నిర్మించే ప్రాంతం

కుప్పం నియోజకవర్గ పరిధిలోని 4వేల ఎకరాలకు సాగు, నాలుగు మండలాలకు తాగు నీటి అవసరాలను తీర్చేందుకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి పాలారు ప్రాజెక్టు నిర్మించాలని నిర్ణయించారు. అందులో భాగంగా రూ.55 కోట్లు కేటాయించారు. ఈ రిజర్వాయర్ నిర్మాణం పూర్తయితే ఆయనకు ఎక్కడ పేరొస్తుందని చంద్రబాబు 2006లో తమిళనాడు వాసులను రెచ్చగొట్టి కోర్టును ఆశ్రయించి ప్రాజెక్టు నిర్మాణాన్ని అడ్డుకున్నారు. తిరిగి పాలారు ప్రాజెక్టును నిర్మించేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చర్యలు చేపట్టారు. రిజర్వాయర్ నిర్మాణానికి రూ.300 కోట్లమేర అధికారులు అంచనాలు సిద్ధం చేశారు.

మెడికల్ హబ్‌గా తిరుపతి

- టీటీడీ ఛైర్మన్ సుబ్బారెడ్డి
- స్విమ్స్‌లో రోగుల సహాయకుల వసతి భవనం, బాలమందిర్‌లో అదనపు హాస్టల్ బ్లాకులను ప్రారంభించిన ఛైర్మన్, ఈఓ



రోగుల సహాయకుల వసతి భవన శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న టీటీడీ ఛైర్మన్, ఈఓ, జేఈఓ



రోగుల సహాయకులకు అల్పాహారాన్ని పంపిణీ చేస్తున్న టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఈఓ ధర్మారెడ్డి, జేఈఓ

తిరుపతి తుడా: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశం మేరకు తిరుపతిని మెడికల్ హబ్‌గా అభివృద్ధి చేస్తున్నామని టీటీడీ ఛైర్మన్ వైవీ.సుబ్బారెడ్డి అన్నారు. స్విమ్స్‌లో రూ.1.95 కోట్లతో నిర్మించిన రోగుల సహాయకుల వసతి భవనాన్ని గురువారం ఈఓ ఏవీ.ధర్మారెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. వసతి భవనాన్ని పరిశీలించి రోగుల సహాయకులతో మాట్లాడారు. వారికి అల్పాహారం పంపిణీ చేశారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. టీటీడీ ఆధ్వర్యంలో స్విమ్స్, బర్డ్, శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం పేదలకు విశేష వైద్యసేవలు అందిస్తున్నాయన్నారు. టాటా క్యాన్సర్ ఆసుపత్రి, అరవింద కంటి ఆసుపత్రిని కూడా తిరుపతికి తీసుకురావడానికి టీటీడీ తన వంతు సహకారం అందించిందన్నారు. రాబోయే రోజుల్లో స్విమ్స్‌లో శ్రీ బాలాజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ, శ్రీ పద్మావతి చిన్నపిల్లల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. తిరుపతిలోని పలు కార్పొరేట్ ఆసుపత్రుల కంటే మిన్నగా తమ సంస్థలు ఉచితంగా వైద్యసేవలు అందిస్తున్నాయన్నారు. స్విమ్స్‌లో రోగుల సహాయకులు పడుతున్న ఇబ్బందులు గమనించి వారి సౌకర్యార్థం ఓపీ బ్లాక్ ఎదురుగా తాత్కాలికంగా షెడ్లు వేసి, వసతి కల్పించామన్నారు. ప్రస్తుతం రూ.2 కోట్లతో అన్ని వసతులతో పక్కా భవనం నిర్మించామని, ఇక్కడ వారికి అన్నప్రసాదం కూడా అందించే ఏర్పాటు చేశామని వివరించారు. ఈ భవనంపైన మరో రెండు అంతస్తుల నిర్మాణానికి రూ.4.40 కోట్లు మంజూరు చేశామని చెప్పారు.

రూ.124 కోట్లతో అంకాలజీ ఆసుపత్రి

క్యాన్సర్‌కు అత్యాధునిక వైద్య చికిత్స, వైద్య సేవలు అందించేందుకు 2023 మే 25న రూ.124 కోట్లతో శ్రీ బాలాజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ ఆసుపత్రిలో కీలకమైన బంకర్ బ్లాక్ భవనాల నిర్మాణానికి భూమి పూజ చేశామని, ప్రస్తుతం నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయన్నారు. ఈ ఆసుపత్రిలో రూ.200 కోట్లతో అత్యాధునిక యంత్రాలు, సదుపాయాలు కల్పిస్తామన్నారు. అలాగే రూ.97 కోట్లతో కార్డియో న్యూరో బ్లాక్ నిర్మాణానికి తమ పాలక మండలి ఆమోదం తెలిపిందన్నారు. శ్రీనివాస సేతు నిర్మాణ పనుల్లో ఇద్దరు కూలీలు చనిపోవడం బాధాకరమన్నారు. జేఈఓ, స్విమ్స్ డైరెక్టర్ సదాభార్గవి, టీటీడీ చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, పీఆర్‌ఓ రవి, వైద్యాధికారులు పాల్గొన్నారు.

పులివెందులలో గెలుస్తావా బాబూ?



లబ్ధిదారులకు కొత్త రేషన్‌కార్డును అందిస్తున్న ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి, మేయర్ శిరీష, కార్పొరేటర్ ఆరణి సంధ్య

తిరుపతి మంగళం: 'వచ్చే ఎన్నికల్లో కుప్పంలోనే గెలిచే దిక్కులేదు.. పులివెందులలో గెలుస్తావా? చంద్రబాబు' అని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి ప్రశ్నించారు. తిరుపతి 19వ డివిజన్ ఎంఆర్‌పల్లిలో గురువారం కార్పొరేటర్ ఆరణి సంధ్య ఆధ్వర్యంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మేయర్ డాక్టర్ శిరీషాతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ 45 ఏళ్ల పాటు రాజకీయంలో ఉండి రాయలసీమ అభివృద్ధిని పట్టించుకోని రాయలసీమ ద్రోహి చంద్రబాబు అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా అధికారంలోకి రావాలన్న దురాలోచనతో పులివెందులకు పోయి...'నేను సింహం లాంటి వాడ్ని' అంటూ ప్రగల్భాలు పలకడం వింతగా ఉందన్నారు. 14 ఏళ్ల పాటు అధికారంలో ఉండి.. రాయలసీమకు ఏమి చేశావ్ చంద్రబాబు అని ప్రశ్నించారు. వైఎస్ కుటుంబాన్ని పులివెందుల ప్రజలు గుండెల్లో పెట్టుకుని పూజిస్తున్నారన్నారు. కుప్పంలో చంద్రబాబు బలహీనత ఇదివరకే నిరూపణ అయ్యిందన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేష్టం



తిరుపతి ప్రసూతి ఆస్పత్రిలో మాట్లాడుతున్న డాక్టర్ పార్థసారథిరెడ్డి

తిరుపతి తుడా: పిల్లలకు తల్లి పాలే శ్రేష్టమని ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పార్థసారథిరెడ్డి తెలిపారు. తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా గురువారం మెటర్నటీ ఆస్పత్రిలో తల్లులు, గర్భిణులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బిడ్డ పుట్టిన మొదటి రోజు నుంచే తల్లి పాలు ఇవ్వాలని సూచించారు. తద్వారా రోగ నిరోధక శక్తి పెరిగి బిడ్డ ఎదుగుదల బాగుంటుందన్నారు. ఎస్వీ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ చంద్రశేఖరన్, రుయా సూపరింటెండెంట్ డాక్టర్ రవిప్రభు మాట్లాడుతూ బిడ్డకు పాలు పడితే అందం పోతుందనే అపోహతో కొంత మంది తల్లులు పాలు ఇచ్చేందుకు వెనుకాడడం బాధాకరమన్నారు. అనంతరం రోటరీ క్లబ్ నిర్వాహకులు చంటి బిడ్డ తల్లులకు బ్రెడ్, పాలు, బిస్కెట్లును అందజేశారు. డాక్టర్ తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

చంద్రగిరి(తిరుపతి రూరల్): తల్లిపాలే బిడ్డకు శ్రేష్టమని, బిడ్డకు ముర్రుపాలు తాగించడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుందని ఎస్వీ మెడికల్ కళాశాల సామాజిక విభాగం డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ రామాంజనేయులు తెలిపారు. చంద్రగిరి గ్రామీణ ఆరోగ్య శిక్షణ కేంద్రంలో గురువారం తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా వైద్య సిబ్బంది, గర్భిణులు, బాలింతలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో గర్భిణులు 52 శాతం మందే బిడ్డకు పాలు ఇస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ బిడ్డ పుట్టినప్పటినుంచి ఆరు నెలలు తల్లిపాలు ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్ శశికళ, వైద్యాధికారులు యుగంధర్, శశికళ, సౌమ్యప్రియ, రేవతి, కాజెల్ ఆనంద్, సౌమ్యప్రియ, తాతాబాయ్, ప్రమీలా తదితరులు పాల్గొన్నారు.



క్లుప్తంగా

రైలు పట్టాలపై ఆత్మహత్య


రైల్వేట్రాక్‌పై ఆత్మహత్య చేసుకున్న లక్ష్మీ నరసయ్య

వెంకటగిరి రూరల్: ఏకష్టమొచ్చిందో ఏమో తెలియదుగానీ జీవితంపై విరక్తి కలిగిన ఓ వ్యక్తి రైలు పట్టాలపై పడుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన బాలాయపల్లి మండలం వెందోడు- వెంకటగిరి రైల్వేస్టేషన్ మధ్య గురువారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. రైల్వే పోలీసుల కథనం.. బాలాయపల్లి మండలం, గొట్టికాడు గ్రామానికి చెందిన చిట్టేడు లక్ష్మీనరసయ్య(47) జీవితంపై విరక్తి చెంది రైలుపట్టాలపై పడుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తల, మొండెం వేరైంది. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గూడూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు ఎస్‌ఐ మాలకొండయ్య తెలిపారు. కేసు దర్యాప్తులో ఉంది.

'ఆడుదాం ఆంధ్ర' ఎంపిక పోటీలు

తిరుపతి అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 2వ తేదీ నుంచి ప్రారంభించిన ఆడుదాం ఆంధ్ర పోటీలకు లోగో, మస్కట్‌ డిజైన్ కోసం ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడల అధికారి మురళీకృష్ణరెడ్డి తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే అభ్యర్థులు ఈనెల 7వ తేదీలోపు స్పోర్ట్స్.ఏపీ.జీఓవీ.ఇన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పోటీల్లో ఎంపికైన విజేతలకు మొదటి బహుమతిగా రూ.50 వేలు, రెండో బహుమతి రూ.30వేలు, మూడో బహుమతిగా రూ.20వేలు అందించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు

WANTED
Ashok Leyland జనరేటర్ కంపెనీ నందు Marketing చేయుటకు డిగ్రీ చదివి అనుభవం కల్గిన వారు వెంటనే కావలెను
9347107395

ANNAMACHARYA
INSTITUTE OF TECHNOLOGY & SCIENCES : TIRUPATI
(AUTONOMOUS)
Accredited by NAAC in "A" grade, Accredited by NBA, New Delhi
Renigunta (M), Tirupati - 517 520
Ph.No: 9848930687. Website: www.aits-tpt.edu.in.
WANTED FACULTY
Applications are invited for Professor / Associate Professor/ Assistant Professor positions in the Departments of CSE/AI/Data Science/ Machine Learning, EEE, ECE, Civil, Mechanical Engineering, English, Mathematics, Physics, Chemistry, MCA, and MBA and can be sent to email ID: aitstpt@gmail.com on or before 11.08.2023. Higher start of pay will be offered in respect of deserving candidates. Programmers: Any Degree holder with PGDCA/BCA/MCA or equivalent, having good programming skills. For Technicians in CE, ME, EEE & ECE: Diploma in related discipline or B.Tech is the eligibility.
Date: 04.08.2023 Sd/- PRINCIPAL

కీళ్లపూడిలో ఉద్రిక్తత


కీళపూడి వద్ద బాలిక హేమావతి మృతదేహంతో రోడ్డుపై రస్తారోకో చేస్తున్న బాధితులు


కీళపూడి వద్ద హైవేరోడ్డుపై ఆందోళనాకారులను పక్కకు లాగుతున్న పోలీసులు

మృతురాలి బంధువుల ఆందోళన
- నిందితులను అరెస్ట్ చేయాలని డిమాండ్
- శవంతో జాతీయరహదారిపై రాస్తారోకో
- అడ్డుకున్న పోలీసులు

పిచ్చాటూరు: మండలంలోని కీళపూడిలో గురువారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. తమ బిడ్డ మృతికి కారకులైన నిందితులను అరెస్ట్ చేయాలంటూ వివాహిత హేమావతి బంధువులు గురువారం ఆందోళన చేపట్టారు. కీళపూడిలో 16 ఏళ్ల బాలిక నిప్పంటించుకుని తిరుపతి రుయా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మరణించిన సంగతి తెలిసిందే. పోస్టుమార్టం పూర్తిచేసి శవాన్ని గురువారం బంధువులకు అప్పగించారు. మృతదేహాన్ని కీళపూడికి తీసుకొచ్చిన బంధువులు భర్త ఇంటి వద్ద ఉంచారు. భర్త, అత్తమామలు వచ్చి అంత్యక్రియలు నిర్వహించాలని పట్టుబట్టారు. పరారీలో ఉన్న అత్తమామలను పోలీసులు వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అంతవరకు శవాన్ని ఇక్కడే ఉంచుతామని భీష్మించుకున్నారు. రెండు రోజుల్లో వారిని అరెస్టు చేసి కోర్టుకు అప్పగిస్తామని పోలీసులు సర్దిచెప్పే ప్రయత్నం చేసినా ఆందోళనాకారులు వినిపించుకోలేదు. అనంతరం హేమావతి బంధువులు జాతీయ రహదారిపైకి తీసుకొచ్చి రాస్తారోకో నిర్వహించారు. మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు రాస్తారోకో కొనసాగింది. జాతీయ రహదారికిరువైపులా సుమారు ఐదు కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరాయి. పుత్తూరు, సత్యవేడు సీఐలు సురేష్‌కుమార్, శివకుమార్‌రెడ్డి తోపాటు ఇద్దరు సీఐలు, ఆరుగురు ఎస్‌ఐలు, పోలీసు సిబ్బందితో ఆందోళనకారులను రోడ్డుపై నుంచి పక్కకు లాగేశారు. శవాన్ని పోలీసులే రోడ్డు నుంచి పక్కకు తప్పించారు. ఈ సమయంలో పోలీసులు, ఆందోళనకారుల మధ్య వాగ్వాదం, తోపులాట జరిగింది. మళ్లీ శవాన్ని భర్త ఇంటి వద్దకు తీసుకెళ్లి చర్చలు జరిపారు.

మృతురాలి కడుపులో కవలలు

మైనర్ బాలిక హేమావతి కడుపులో ఇద్దరు కవల పిల్లలు విగతజీవులుగా ఉన్నట్లు పోస్టుమార్టంలో వెల్లడైంది. ఈ ఇద్దరు పిల్లలను శవంతో పాటు మూటగట్టి ఉంచినట్లు తెలియడంతో బంధువులు, స్థానికు కళ్లు చెమ్మగిల్లాయి. బాలిక తల్లిదండ్రులు, సోదరుని ఆర్తనాదాలు చూసి పోలీసులు సైతం చలించిపోయారు.

> **రెండు రోజుల్లో పట్టుకుంటాం**
>
> కీళపూడిలో బాలిక మృతి కేసులో నిందితులను రెండు రోజుల్లో పట్టుకుంటాం. కోర్టులో హాజరు పరిచి చట్టపరమైన శిక్ష పడే ప్రయత్నం చేస్తాం. పెద్ద సెక్షన్‌లతో కేసు నమోదు చేశాం. మృతురాలి భర్తతో పాటు అతని తల్లిదండ్రుల పాత్ర ఏమైనా ఉన్నట్లు విచారణలో తేలితే వారిపైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. ఇందులో బాదితులకు ఎలాంటి అనుమానం వద్దు. – శ్రీనివాసరావు, డీఎస్పీ, పుత్తూరు

అమృత ఆహారాన్ని భుజిద్దాం


ఆరోగ్య పరుగు ర్యాలీలో నిర్వాహకులు, ప్రకృతి వ్యవసాయ ప్రేమికులు

- నేటి నుంచి మూడు రోజుల ఆర్గానిక్ మేళా

తిరుపతి కల్చరల్: రోజూ గోఆధారిత ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో అమృతతుల్యమైన ఆయుష్షు, ఆరోగ్యం పొందవచ్చని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. శుక్రవారం నుంచి ఆదివారం వరకు తిరుపతిలో ప్రారంభం కానున్న రాయలసీమ ఆర్గానిక్ మేళాను పురస్కరించుకొని గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం ఆధ్వర్యంలో గురువారం శ్రీదేవి కాంప్లెక్స్ నుంచి ఇస్కాన్ రోడ్డులోని టీటీడీ మైదానం వరకు ఆరోగ్య పరుగు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో రైతులు పండించిన పలు రకాల కూరగాయలు, ఆకు కూరలు, పండ్లు ప్రదర్శిస్తూ ఆకట్టుకున్నారు. ఈ ర్యాలీని గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం వ్యవస్థాపకుడు కుమారస్వామి ప్రారంభించి ప్రసంగించారు. దేశవ్యాప్తంగా నేడు ఆర్గానిక్ ఉత్పత్తులకు డిమాండ్ పెరిగిందని, ఇందుకు తగ్గట్టుగా తాము ఎప్పటికప్పుడు తర్ఫీదునిస్తూ తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అనంతరం రైతు సాధికారిత సంస్థ జిల్లా అధికారి మునిరత్నం మాట్లాడారు. తిరుపతి జిల్లాలో తాము 700 మంది రైతులకు ప్రకృతి వ్యవసాయంలో శిక్షణ ఇచ్చామని తెలిపారు. ఈ మేరకు తమ సంస్థ తరపున శుక్ర, శని, ఆదివారాల్లో టీటీడీ మైదానంలో నిర్వహించే ఆర్గానిక్ మేళా ప్రదర్శనలో అమ్మకానికి పలు రకాల ఉత్పత్తుల స్టాల్స్‌ను అందుబాటులో ఉంచనున్నట్లు వెల్లడించారు. రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు రాజ్‌కుమార్, రవికుమార్, ప్రకృతి వ్యవసాయ నిపుణులు గంగాధరం, తిరుపతి టెర్రస్ గార్డెన్స్ కోర్ కమిటీ సభ్యుడు టీవీ.మనోహర్, కృష్ణ పాల్గొన్నారు.

వైద్యుల పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ

తిరుపతి తుడా : ఎస్వీ మెడికల్ కళాశాల, రుయా ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న సీనియర్ రెసిడెంట్ వైద్యుల పోస్టులు భర్తీ చేయనున్నారు. నేషనల్ మెడికల్ కౌన్సిల్ ఆదేశాలకు అనుగుణంగా వైద్యుల పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టారు. మొత్తం 67 వైద్యుల పోస్టులను వాక్ ఇన్ ఇంటర్వ్యూల ద్వారా భర్తీ చేయనున్నారు. ఎస్వీ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ కార్యాలయంలో ఈనెల 7వ తేదీన ఉదయం 10 నుంచి 5గంటల వరకు అభ్యర్థులకు ఇంటర్వ్యూలను నిర్వహించనున్నారు.

విభాగాల వారీగా ఖాళీల వివరాలు

అనాటమీ- 06, ఫిజియాలజీ-04, బయోకెమిస్ట్రీ -04, ఫార్మకాలజీ-06, పాథాలజీ-03, మైక్రోబయాలజీ- 05, ఫోరెన్సిక్-04, కమ్యూనిటీ మెడిసిన్-06, జనరల్ మెడిసిన్-03, జనరల్ సర్జరీ -06, రేడియో డయాగ్నోసిస్ / రేడియాలజీ -03, ఎమర్జెన్సీ మెడిసిన్ -09, రేడియో థెరఫీ - 01, హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ -01, కార్డియాలజీ -01, న్యూరాలజీ-01, కార్డియోతోరాసిక్ సర్జరీ / సీవీటీ సర్జరీ-01, ప్లాస్టిక్ సర్జరీ- 01, యూరాలజీ-01, న్యూరో సర్జరీ-01

అర్హత, ఆసక్తిగల అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు 2 సెట్ల జిరాక్స్ కాపీలను వెంటతీసుకురావాల్సి ఉంది. ఇతర వివరాలకు

https://chittoor.ap.gov.in
https://tirupati.ap.gov.in
www.svmctpt.edu.in

లేదా ఫోన్ నెంబరు : 9246991845 ను సంప్రదించవచ్చని సంబంధిత అధికారులు పేర్కొన్నారు.

ఎస్వీయూలో పోలీసుల కవాతు

తిరుపతి సిటీ : యూనివర్సిటీ బంద్‌కు ప్రతిపక్ష పార్టీల నాయకులు పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు గురువారం కవాతు నిర్వహించారు. తిరుపతి స్మార్ట్ సిటీలో భాగంగా నగరపాలక సంస్థ ఎ స్వీ యూనివర్సిటీ మీదుగా మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టింది. దీన్ని ఓర్వలేని ప్రతిపక్ష పార్టీల నా యకులు విద్యార్థుల్లో అపోహలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం యూనివర్సిటీ బంద్‌కు పిలుపునిచ్చారు. దీంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పోలీసులు యూనివర్సిటీ ప్రాంగణంలో కవాతు నిర్వహించారు. ప్రశాంత వాతావరణానికి భంగం కలిగేలా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.


ఎస్వీ యూనివర్సిటీ ప్రాంగణంలో కవాతు చేస్తున్న పోలీసులు

ట్రాక్టర్ బోల్తాపడి డ్రైవర్ మృతి


బోల్తా పడ్డ ట్రాక్టర్ కింద ఉన్న డ్రైవర్ వెంకటసుబ్బయ్య


మృతి చెందిన వెంకటసుబ్బయ్య

చిల్లకూరు: ట్రాక్టర్ బోల్తాపడి డ్రైవర్ మృతిచెందిన సంఘటన చిల్లకూరు మండలం, తిప్పగుంట పాళెం సమీపంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం.. మండలంలోని పారిచెర్ల వారిపాళెం గ్రామానికి చెందిన శ్రీనివాసులురెడ్డి వద్ద నల్లాయగారిపాళెం గ్రామానికి చెందిన కొంటి వెంకటసుబ్బయ్య (44) పదేళ్లుగా ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో రొయ్యల గుంతలను దున్నేందుకు ట్రాక్టర్ తీసుకెళ్లిన సుబ్బయ్య పనిపూర్తి చేసుకుని ఇంటి వచ్చే క్రమంలో నేరుగా రొయ్యల గుంతల కట్టను ఎక్కించడంతో ఒక్క సారిగా ట్రాక్టర్ తిరగబడింది. దీంతో వెంకటసుబ్బయ్య ట్రాక్టర్ కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు.

కారును ఢీకొన్న కంటైనర్


జాతీయ రహదారిపై బోల్తాపడిన కారు

నాయుడుపేట టౌన్: మండల పరిధిలోని మూర్తిరెడ్డపాళెం గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై గురువారం నెల్లూరు వైపు వెళుతున్న కారును వెనుక నుంచి వస్తున్న కంటైనర్ లారీ వేగంగా వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న నలుగురు కుటుంబ సభ్యులకు గాయాలయ్యాయి. పోలీసుల కథనం.. నెల్లూరు బీవీ నగర్‌కు చెందిన కోడవలూరు కిరణ్‌కుమార్ అతని భార్యాపిల్లలతో కలిసి గురువారం కారులో చెన్నై నుంచి నెల్లూరుకు వెళుతున్నారు. మార్గమధ్యంలో మూర్తిరెడ్డిపాళెం గ్రామ సమీపంలో జాతీయ రహదారి వద్ద స్వర్ణముఖి నది బ్రిడ్జిపై వెనుక నుంచి వస్తున్న కంటైనర్ లారీ వేగంగా కారును ఢీకొంది. ప్రమాదంలో కారు బోల్తా పడింది. అందులో ఉన్న కిరణ్‌కుమార్‌తో పాటు భార్య స్వప్నిక, ఎనిమిదేళ్ల జోషిత్‌తో పాటు 6 నెలల జ్ఞానితలకు గాయాలయ్యాయి. సీఐ నరసింహరావుతో పాటు ఎస్‌ఐ శ్రీకాంత్ సంఘటనా స్థలానికి చేరుకుని రహదారి మధ్యలో నిలిచిపోయిన కంటైనర్ లారీతో పాటు కారును పక్కకు జరిపి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. కేసు దర్యాప్తులో ఉంది.

అనంతపురం, చిత్తూరు విజయకేతనం

వెంకటగిరి: స్థానిక తారకరామా క్రీడాప్రాంగణంలో జరుగుతున్న సౌత్‌జోన్ సీనియర్ మహిళల క్రికెట్ పోటీల్లో అనంతపురం- కడప, చిత్తూరు- కర్నూలు జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌ల్లో అనంతపురం, చిత్తూరు జట్లు విజయం సాధించాయి. గ్రౌండ్-1లో అనంతపురం- కడప జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో కడప జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. 31.4 ఓవర్లలో 115 పరుగులు చేసి ఆలౌట్ అయింది. అనంతపురం జట్టు 38 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 116 పరుగులు చేసింది. అలాగే గ్రౌండ్-2లో చిత్తూరు- కర్నూలు జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో కర్నూలు జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుని నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 142 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన చిత్తూరు జట్టు 31.2 ఓవర్లలో 8 వికెట్లు నష్టానికి 143 పరుగులు చేసి 2 వికెట్ల ఆధిక్యంతో విజయం సాధించింది.

సెల్‌ఫోన్ సిగ్నల్ కోసం..


శ్రీనివాసులు (ఫైల్)

భాకరాపేట : సెల్‌ఫోన్ సిగ్నల్ కోసం భవనంపైకి ఎక్కి ప్రమాదవశాత్తు కిందపడి యువకుడు మృతి చెందిన ఘటన గురువారం తలకోనలో చోటుచేసుకుంది. ఎర్రావారిపాళెం ఎస్‌ఐ వెంకటేశ్వర్లు కథనం.. బుధవారం రాత్రి తిరుపతి జిల్లా, తాటితోపునకు చెందిన శ్రీనివాసులు (34) తన స్నేహితులుతో కలిసి తలకోన పర్యాటక కేంద్రానికి వచ్చారు. తలకొన ఆలయ సమీపంలోని ఓ ప్రయివేటు లాడ్జీలో అద్దెకు రూము తీసుకున్నారు. స్నేహితులతో కలిసి మద్యం సేవించి సంతోషంగా గడిపారు. ఫోన్ సిగ్నల్ కోసం భవనంలోని పిట్టగోడపైకి ఎక్కి ప్రమాదవశాత్తు కాలు జారి మూడో అంతస్తు నుంచి కింద పడిపోయాడు. మృతదేహానికి తిరుపతి రుయా ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించి తల్లిదండ్రులకు అప్పగించారు. కేసు దర్యాప్తులో ఉంది.

వేడుకగా శ్రీమహాలక్ష్మి మహాయాగం


రామానుజాచార్యులకు పూజలు నిర్వహించి గురువందనం సమర్పిస్తున్న ఝులారియా పీఠాధిపతి ఘన్‌శ్యామాచార్యజీ మహరాజ్


శోభాయాత్రలో కలశాలతో సాగుతున్న మహిళా భక్తులు

తిరుపతి కల్చరల్:ప్రపంచశాంతి, మానవాళి సంక్షేమం కోసం జగద్గురు రామానుజాచార్యుల సంప్రదాయ పరంపరను సాగిస్తున్న రాజస్థాన్ ఝులారియా పీఠాధిపతి ఘన్‌శ్యామాచార్యజీ మహరాజ్ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు తలపెట్టిన శ్రీమహాలక్ష్మి మహాయాగ యజ్ఞం గురువారం అత్యంత వేడుకగా ప్రారంభమైంది. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమన్నారాయణ ఉత్సవర్ల పల్లకీ ఊరేగింపుతో రామతులసీ కల్యాణ మండపం నుంచి సామవాయి రోడ్డులోని యాగ యజ్ఞ మండపం వరకు శోభాయాత్ర సాగింది. దీనికిముందు ఝులారియా పీఠాధిపతి ఘన్‌శ్యామాచార్యజీ మహరాజ్ ఆధ్వర్యంలో రామానుజ సర్కిల్లోని జగద్గురువు రామానుజాచార్యుల విగ్రహానికి పూజలు నిర్వహించి గురువందనం సమర్పించారు. అనంతరం శోభాయాత్రలో 225 కలశాలతో మహిళా భక్తులు, పండరీపుర వార్‌కరీ సంప్రదాయ పిల్లల ప్రదర్శన, భక్త బృంద కోలాటాలతో వివిధ రాష్ట్రాలకు చెందిన 225 మంది వేద పండితులు పాల్గొన్నారు. శోభాయాత్ర అనంతరం ప్రత్యేకంగా 225 కుండలాలతో ఏర్పాటు చేసిన హోమ మండపాల్లో పీఠాధిపతి ప్రత్యేక పూజలు నిర్వహించి జ్వాలా ప్రజ్వలన చేసి శ్రీమహాలక్ష్మి మహాయాగ యజ్ఞం ఆరంభించారు. యజ్ఞ ప్రధాన ఆచార్య కైలాస్ చంద్రస్వామీజీ, మహాయాగ కో-ఆర్డినేటర్ కుప్పాల గిరిధర్‌కుమార్ పాల్గొన్నారు.

ధర్మకర్తల మండలి సభ్యులకు శిక్షణ


మాట్లాడుతున్న పాలక మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తలమండలి సభ్యులకు రాష్ట్ర దేవాలయపాలన సంస్థ ఆధ్వర్యంలో గురువారం శిక్షణా తరగతులు నిర్వహించారు. 'సీతా' డైరెక్టర్ రామచంద్రరావు మాట్లాడుతూ, ఆలయాల్లో ధర్మకర్తల మండలి పాత్ర చాలా కీలకమన్నారు. ఆయా ఆలయాలకు పేరు వచ్చేలా పనిచేయడం, వాటిని అభివృద్ధి చేయడం, దాతల సహకారంతో భక్తులకు బస వసతి కల్పించడం, పురాతన ఆలయాలకు ప్రాచుర్యం కల్పించడం, వివిధ శాఖలతో సమన్వయం చేసుకుని ఉత్సవాలను వైభవంగా నిర్వహించడం..ఇత్యాది పలు కీలక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ, తమ హయాంలో ప్రధాన ఆలయాలతో పాటు పురాణ ప్రసిద్ధి చెంది, ఉనికి కోల్పోతున్న పురాతన ఆలయాలను గుర్తించి, వాటిని జీర్ణోద్ధరణ చేసి అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రస్తుతం 31 అనుబంధ ఆలయాలకు మహర్దశ పట్టిస్తున్నట్టు పేర్కొన్నారు. గిరిప్రదక్షిణ మార్గంలో 10వేల మొక్కల పెంపకం చేపట్టినట్లు తెలిపారు. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి సహకారం దాతల విరాళాలు సేకరించి ఆలయాలను మరింత అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు మల్లికార్జున్‌ప్రసాద్, సతీష్ మాలిక్, ధర్మకర్తల మండలి సభ్యులు బుల్లెట్ జయశ్యామ్, సాధన మున్నా రాయల్, పసల సుమతి, దేశమ్మ ఆలయ చైర్మన్ వేణుబాబు, సభ్యులు రాజేష్, విజయ్, పలమనేరు వెంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్ వీరభద్రయ్య, సభ్యులు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ, తిరుపతి జిల్లా
షార్ట్ టెండరు ప్రకటన
గోతాలు రవాణా నిమిత్తం స్టేజ్-1 రవాణా కాంట్రాక్టర్ నియామకము కొరకు
నెం.Lr.No.Mktg/1/Gunnies/KMS2023-24 తేది. 04.08.2023
తిరుపతి జిల్లా నందలి బఫర్ గోదాముల నుండి జిల్లాలోని నిర్దేశించబడిన రైస్ మిల్లులకు / ధాన్యంకొనుగోలు కేంద్రంలకు / ఇతర బఫర్ గోదాములకు మరియు జిల్లా వెలుపల ఉన్న ఇతర జిల్లాల స్టోరేజి పాయింట్‌లు / బఫర్ గోదాములకు గోతాలు క్రొత్త / పాత గోతాలు రవాణా చేయుట కొరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ తిరుపతి జిల్లా వారు గోతాల రవాణ కాంట్రాక్టర్‌ని (హమాలి కూలీలతో కలిపి) 04.08.2023 నుండి 31.03.2024 వరకు నియమించుటకు గాను ఆసక్తి గల అభ్యర్థుల / అసోసియేషన్లు / సంస్థల నుండి సీల్డ్ టెండర్లను కోరడమైనది.
దిగువ ఇవ్వబడిన టైం షెడ్యూలు ప్రకారము కార్యాలయ పనివేళల్లో District Civil Supplies Manager, APSCSCL, తిరుపతి వారి పేరిట డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో రూ.8,000/-లు తిరుపతిలో చెల్లుబాటు అయ్యేటట్లు చెల్లించి డిస్ట్రిక్ సివిల్ సప్లై మేనేజర్ వారి కార్యాలయము, APSCSCL, తిరుపతి నుండి టెండరు డాక్యుమెంట్ వగైరాతోపాటు టెండరు ఫారాన్ని (బదిలీ చేయబడదు) పొందవచ్చును.

టెండరు అమ్మకం	టెండరు దాఖలుకు ఆఖరి తేది	టెండరు తెరుచు తేది
04.08.2023 నుండి 08.08.2023 మధ్యాహ్నం 12.00 గం.ల వరకు	08.08.2023 మధ్యాహ్నం 12.00 గం. వరకు	08.08.2023 సాయంత్రం 04.00 గం.లు

టెండర్లు జిల్లా జాయింట్ కలెక్టర్, తిరుపతి వారి సమక్షములో టెండరు కమిటీ ద్వారా తెరువబడును. ఏ కారణం చేతనైనను టెండర్లు తెరుచు తేది సెలవు దినంగా ప్రకటించబడితే, తదుపరి పని దినమున అదే సమయానికి తెరువబడును. ఏ కారణం చూపకుండా టెండర్లలో మార్పుచేయుటకుగాని, వాయిదా వేయుటకుగాని, పూర్తిగా రద్దు పరచుటకుగాని, జిల్లా జాయింట్ కలెక్టర్, తిరుపతి వారికి పూర్తి అధికారము కలదు. మరింత సమాచారము కొరకు సంప్రదించవలసిన నెంబర్లు: జిల్లా మేనేజర్: 7702573537, అసిస్టెంట్ మేనేజర్ : 8008901711.
సం/- శ్రీ డి.కె.బాలాజీ, ఐ.ఏ.ఎస్.,
జాయింట్ కలెక్టర్ & వైస్‌ఛైర్మన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, APSCSCL, తిరుపతి జిల్లా.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

COACHING
Anils Advaitha Neet Academy Neet Long Term Coaching అడ్మిషన్లు జరుగుచున్నవి. బాల బాలికల వేర్వేరు హాస్టల్ వసతి కలదు. Physics, Chemistry లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోబడును. సంప్ర 8096610738, 8096610758

DIRECT FINAL YEAR
Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT,B.Tech,Diploma,MA,M.Com,M.Sc, MBA,MCA,Regular/lateral entry.9381287629

Direct Final Year :- BA / B.Com / B.Sc / BBA / BCA / MA / M.Sc / MBA / MCA / Diploma / B.Tech / M.Tech / (Discountinued). Contact : 99481 59688.

ONE SITTING
Direct 10th, Inter one Sitting, B.A, B.Com,B.Sc, BBA, B.Tech,M.A, M.Com, M.Sc, MBA, MCA, Distance Education, Tirupati, 7416478396, 7416478395.

PARAMEDICAL
B.Sc Nursing,BPT& Paramedical Courses Available. DMLT, Anesthesia, Dialysis, Cardiology, Cathlab, Opthalmic. Any Inter Eligible, Tirupati, 7416478396, 7416478395.

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులకు కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Real Estate

FLATS FOR SALE
Ready to Occupay తిరుపతి, S.V.అగ్రికల్చరల్ కాలేజి సమీపమున, పేరూరు గ్రామానికి దగ్గరలో రెరా మరియు తుడా అప్రూవల్ తో నిర్మించిన సిద్దార్థ అవెన్యూలో 3 BHK & 2 BHK ఫ్లాట్‌లు అమ్మకమునకు సిద్ధంగా కలవు. బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. 96524 30332, 97008 01226.

LEASE/RENT
రేణిగుంట, ఓల్డ్ చెక్‌పోస్ట్, శ్రీనివాస కాలేజ్ ఎదురుగా, 80ft రోడ్ 4 ఫ్లోర్స్, ప్రతి ఫ్లోర్ 4,000 sft పార్కింగ్ సౌకర్యం, కాలేజీలు, హాస్పిటల్స్, షాపింగ్ మాల్స్ అనుకూలం 9912032550, 9849268970

Services

బంగారం కొనబడును
బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్, సంప్ర॥ 99481 66555.

TOURS & TRAVELS
కార్తీకపౌర్ణమి సందర్భంగా కాశీయాత్ర 22-11-2023, ద॥పూరి, కోణార్క్, భువనేశ్వర్, సాక్షి గోపాల్,అలహాబాద్, సీతామడి, 9రోజులు టి॥ ఒక్కింటికి 10500. STట్రావెల్స్. 9885853240

క్రికెట్ గురించి తాజా సమాచారానికి, రచనలకు
సాక్షి స్పోర్ట్స్

Wanted

SPSRఅగ్రోలో Escortsట్రాక్టర్లు, ఇంప్లిమెంట్స్ మార్కెటింగ్ చేయుట కొరకు ఆయా మండలాల లో నియమించు అభ్యర్థులు కావలెను. మంచి జీతం +TA+DA+ఇన్సెంటివ్ కలదు. 8500354444.

తిరుపతి గాదంకి టోల్ ప్లాజా వద్ద గల Coffee Express Outlet లో పనిచేయుటకు సర్వీస్ Boys & Girls కావలెను. 14 మంది కావలెను. జీతం: రూ.15,000ల వరకు ఇవ్వబడును. సంప్ర:9966149999.

హరికృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ కావలెను. ఫ్రీవసతి + భోజనం. జీ:18k హైదరాబాద్: 9640258899, విజయవాడ: 9640648899.

మీ మొబైల్ ద్వారా మా కంపెనీ అడ్వర్టైజ్‌మెంట్ పంపుతూ వారం వారం అధిక ఆదాయం పొందండి. మీ అడ్రస్ వాట్సప్ చేయండి. వివరాలకు కాల్ చేయండి. 95736 33520, 90596 33520.

ప్రముఖ సంస్థకు మాయొక్క మొబైల్ ద్వారా సమాచారం పంపుతూ వారం వారం అధిక ఆదాయం సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సప్ చేయండి. 88854 86421.

కష్టమైనా సులువు కాదు. VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి M/F ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డ్రైవర్స్ కావలెను. జీ 12000 - 35000/- ఫ్రీ రూమ్ + భోజనం. HYD. Ph : 8919613984.

తిరుపతి, శ్రీకాళహస్తి, నాయుడుపేట ఏరియాలో బుక్స్ మార్కెటింగ్ చేయుటకు కావలెను.కమీషన్ మాత్రమే ఇవ్వబడును. 2 వీలర్ కంపల్సరీ. ఫోన్ : 9398981980

నాలుగులైన్ల ప్రకటనకు : రూ. 375/-
అదనపు లైనుకు : రూ . 90/-
Contact
9705444178
951602970